మనం
నల్లగొండ
సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
మంగళవారం । 15 । ఆగష్టు । 2023 । పేజీలు : 6

## కాంగ్రెస్ నుండి బిఆర్ఎస్‌లోకి చేరిన ఎంపిటిసి



**పెన్‌పహాడ్ ఆగస్టు 14 మనం న్యూస్ః** స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి నియోజకవర్గంలో చేస్తున్న అభివృద్ధిని చూసి మండల పరిధిలోని అనాజీపురం, దోసపహాడ్ గ్రామాలకు చెందిన ఎంపిటిసి గద్దల నాగరాజు సోమవారం హస్తం పార్టీ నుండి బిఆర్ఎస్ పార్టీలోకి చేరారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ వెంకటనారాయణగౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు దొంగరి యూగేంధర్, నాయకులు అంజయ్య, సర్పంచ్ చెన్ను శ్రీనివాస్‌రెడ్డి, జగన్, సైదులు, వినోద్, విజయ్, జానీ, సత్యనారాయణ, ఒంటెద్దు నర్సింహరెడ్డి, తదితరులు పాల్గొన్నారు. పార్టీలో చేరిన వారిలో విజయ్‌కూమార్, శంకర్, నాగరాజు, చంటి, ప్రసాద్, హేమంత్, ఆశోక్‌లకు గులాబి కండువ కప్పి మంత్రి పార్టీలోకి ఆహ్వానించారు.

# చట్టం "ఆ" ఖాకీ.. కి చుట్టమా..?

- అడ్డగోలుగా వసూళ్లకు పాల్పడుతున్న వైనం
- ఆయనలో కనిపించని మానవత్వం
- బాధితుల మొర ఆలకించని దుస్థితి
- ఆ పోలీస్ అధికారిపై జిల్లా కేంద్రంలో ఆరోపణల వెల్లువ



**సూర్యాపేట ఆగస్టు 14 మనం ప్రతినిధిః**
ప్రజలకు న్యాయం చేయాల్సిన ఖాకీలలో కొందరు...... చట్టంలోని లోసుగులను చుట్టంలా మార్చుకుంటున్నారు.... జనం ఏదైనా సమస్యపై అన్యాయం జరిగిందని తమకు న్యాయం చేయాలంటు పిర్యాధు చేస్తే..... ఆ అధికారి మాత్రం రాజకీయంగా అంగ బలం, ఆర్థబలం ఉన్న వారికి వత్తాసు పలుకుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి..... విషయంలోకి వెళితే సూర్యాపేట జిల్లా కేంద్రంలో..... ఓ పట్టణ స్థాయి పోలీస్ అధికారి తీరు దీనికి అద్దం పడుతుంది..... తను బాధ్యతలు చేపట్టిన నాటినుండి ఆ అధికారి ఆడిందే ఆట, పాడిందే పాట అన్నచందం గా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు బాధితుల నుంచి వెల్లువెత్తున్నాయి...... ఏ కేసు తన దృష్టికి వచ్చిన..... కాసులతో ఆ కేసుకు పట్టులేకుండా చేస్తున్నట్లు విమర్శలు వినిస్తున్నాయి... దీంతో న్యాయం జరుగని నిజమైన బాధితులు లబోదిబోమంటున్నారు...... ఈ అధికారి చార్జ్ తీసుకున్న అనంతరం..... జిల్లా కేంద్రంలోని ఓ ప్రయివేటు నర్సింగ్ హోమ్‌లో గర్భ విచ్ఛిత్తి జరుగుతున్నాయని పెద్ద ఎత్తున ఆసుపత్రిపై దాడులు జరిగాయి...... ఈ నేపథ్యంలో బాధితులు కొందరు పిర్యాధు సైతం చేయడం జరిగింది..... ఈ వ్యవహారంలో ఆరోపణలు ఎదుర్కోంటున్న వ్యక్తులపై కేసు నమోదు చేయడం జరిగింది..... కానీ ఇక్కడ మెలికేమిటంటే.... మొదటిగా పోలీస్ అధికారులు ఆ వ్యవహారంలో ఒక మెడికల్ అధికారికి సంబంధం ఉందని మీడియాకు, మొదటిగా విడుదల చేసిన ప్రెస్ నోట్‌లో పేరు ఉండగా మరిసటి రోజు మాత్రం ఆ అధికారి పేరు తొలగించడం పెద్ద ఎత్తున చర్చకు దారి తీసిన విషయం తెలిసిందే...... ఇందులో పెద్ద ఎత్తున కాసులు చేతులు మారాయని ఆరోపణలు వినిపించిన విషయం విధితమే.... దీంతోపాటుగా పట్టణంలోని ఒక యువకుడు ఒంటిపై కిరోసిన్ పోసుకుని ఆత్మహత్యకు పాల్పడి, చికిత్స పొందుతు రెండు రోజుల తర్వాత మృతి చెందాడు..... ఈ కేసుకు సంబంధించి 306 సెక్షన్ కింద కేసు నమోదు చేయడం జరిగింది..... అయితే బాధితులకు సరైనా న్యాయం జరుగకుండా నామమాత్రపు కేసు పెట్టి లక్షల్లో వసూలు చేశారని ఆ అధికారిపై ఆరోపణలు అప్పుడు గుప్పుమన్నాయి..... అంతే కాకుండా ఇటివల ఎన్‌టిఆర్ కాలనీకి చెందిన వ్యక్తి ఉరి వేసుకుని..

2లో...

## ఫరేడ్ ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్, ఎస్పీ



**సూర్యాపేట ఆగస్టు 14 మనం ప్రతినిధిః**
స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలోని ఫరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించే వేడుకలకు సంబంధించిన ఏర్పాట్లను సోమవారం అధికారులతో కలిసి కలెక్టర్ వెంకట్రావ్, ఎస్పీ రాజేంద్ర ప్రసాద్‌లు పరిశీలించారు. ఈ సందర్భంగా గౌరవ వందనం స్వీకరించే, సభ స్థలి ప్రాంగణాన్ని, శకటాలు, స్టాల్స్‌ను ఏర్పాట్లను స్వయంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ నాగేశ్వర్రావు, డీఎస్పీలు నాగభూషణం, రవి, పిడి కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి పర్యటనకు 17 తేదీలోపు అన్ని ఏర్పాటు పూర్తి చేయాలి : కలెక్టర్



**సూర్యాపేట ఆగస్టు 14 మనం ప్రతినిధిః**
జిల్లా కేంద్రంలో ఈ నెల 20 తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ పర్యటన సందర్భంగా పలు ప్రారంభోత్సవాలకు సంబంధించి పనులను ఈ నెల 17వ తేదీ వరకు పూర్తి చేసి ప్రారంభానికి సిద్ధంగా ఉంచాలని కలెక్టర్ ఎస్ వెంకట్రావ్ సంబంధిత అధికారులకు ఆదేశించారు. సోమవారం పట్టణంలోని కుడకుడ సమీపంలో నూతన కలెక్టరేట్ కార్యలయం, ఎస్పీ కార్యాలయం, మెడికల్ కళాశాల, కొత్త మార్కెట్ యార్డ్‌ల వద్ద ఏర్పాట్లను పరిశీలించారు. అదేవిధంగా కేసిఆర్ హెలిఫ్యాడ్‌ను ఎస్పీ రాజేంద్ర ప్రసాద్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ....... ముందస్తుగా రూట్ మ్యాప్‌ను సిద్ధం చేసుకోవాలని ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా పటిష్ట చర్యలను తీసుకోవాలని జిల్లా పోలీస్ అధికారులకు ఆదేశించారు. పట్టణంలోన పారిశుధ్య పనులకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని, మొత్తం పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. కొత్త కలెక్టరేట్‌తోపాటు డిపిఓ ఎస్పీ, ఇంటిగ్రేటేడ్, మెడికల్ కాలేజీ ప్రారంభించనున్నారని, తెలిపారు. 60 ఫీట్ల రోడ్డు ఇరువైపులా నాటిన మొక్కలను పరిశీలించారు. ఆయన వెంట అధనపు కలెక్టర్‌లు సిహెచ్ ప్రియాంక, వెంకట్‌రెడ్డి, అఢిషనల్ ఎస్పీ నాగేశ్వర్రావు, ఆర్, ఎన్‌బి ఈఈ యాకూబ్, కమీషనర్ రామాంజుల రెడ్డి, ఆర్డీఓ వీర బ్రహ్మచారి, ఎమ్మార్వో శ్యాం సుందర్‌రెడ్డి, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**ప్రజావాణి ధరఖాస్తుల పరిశీలన**
ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావ్ ధరఖాస్తు దారులనుండి వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా పలు సమస్యలపై వచ్చిన ఆర్జీలకు సంబంధించి ఆయా శాఖల జిల్లా అధికారులతో మాట్లాడి త్వరిత గతిన పరిష్కరించే విధంగా చూడాలని ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్‌తో పాటు అధనపు కలెక్టర్ ప్రియాంక, వెంకట్‌రెడ్డి, ఎస్పీ రాజేంద్ర ప్రసాద్, డిఆర్‌డిఓ పిడి కిరణ్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# చట్టం ''ఆ'' ఖాకీ.....కి చుట్టమా.....?

(మొదటి పేజీ తరువాయి)

ఆత్మహత్య చేసుకోగా దీనిపై మృతుడి తల్లి పట్టణ పోలీసులకు పిర్యాధు చేసింది.... తన కొడుకు మృతిపై అనుమానాలు ఉన్నాయంటు మిడీయా ఎదుట వాపోయింది..... దీంతో అనుమానం వ్యక్తం చేస్తు ముగ్గురిపై పిర్యాధు చేయబోగా తమపైనే కేసు పెడతావంటు పోలీసులు బెదిరించారని మృతుని కుటుంబ సభ్యులు ఆరోపించారు..... విషయమేమిటంటే చనిపోయిన వ్యక్తికూడా అవమానంతో చనిపోతున్నంట్లు సుసైడ్ నోట్‌లో లిఖితపూర్వకంగా రాసి పెట్టాడు...... ఆ విషయాన్ని కూడా పోలీసులు బహిరంగ పరుచకుండా చేశారనే ఆరోపణలు బాధితుల నుండి వినిపిస్తున్నాయి....... ఈ మృతికి సంబంధించి కేసు నమోదు చేశామని పోలీసులు అంటున్నారే తప్ప నిందితులను నేటికి ఎందుకు అదుపోలోకి తీసుకోలేదని బాధితులు ప్రశ్నిస్తే పొంతనలేని సమాధానం చెబుతున్నారని మృతుని బంధువులు ఆరోపిస్తున్నారు....... ఇప్పటి వరకు కూడా నిందితులను రిమాండ్ చేయకపోవడమేమిటాని, ఖాకీల తీరుపట్ల బాధితులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు...... బాధితులు మాత్రం ఈ కేసు విషయమై అమ్యాఅమ్యాలు ముట్టాయని అందుకే కేసుకు సంబంధించి పూర్వపరాలను విచారించడంలో నెలకు పైగా కాలం గడుస్తున్న, పోలీసులు ఆలసత్వం వహిస్తునారని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు...... ఇవే కాక ఇటీవల ఆంధ్ర ప్రాంతానికి చెందిన భవన నిర్మాణ కార్మికుడు పట్టణంలోని ఓ అపార్ట్ మెంట్‌లో పని చేస్తు అందులో పని చేసే వ్యక్తితో గొడవ పడి ఘర్షణ జరిగిన నేపథ్యంలో నిందితుడు కొట్టిన దెబ్బలకు రెండు రోజుల తర్వాత ప్రభుత్వ ఆసుత్రిలో చికిత్స తీసుకుంటు మృతి చెందాడాని మృతుని భార్య, బంధువులు తన భర్తను కొట్టడం వలనే మృతి చెండాడని పోలీసులకు పిర్యాధు చేసింది...... మృతికి కారణమైన నిందితున్ని శిక్షించాలంటు రెండు రోజుల పాటు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి మార్చురీ వద్ద తన ఇద్దరు చిన్నారులతో, నిద్రహారాలు లేకుండా నిరీక్షించింది........ అయితే పోస్ట్‌మార్టం రిపోర్ట్ అందకుండానే సాధారణ




మృతిగా చిత్రికరించారంటు మృతుడి భార్య మిడీయా ముందు ఆవేదన వ్యక్తం చేసింది....... ఈ కేసుకు సంబంధించి కూడా ఆ అధికారికి ముడుపులు ముట్టాయని గుసగుసలు వినిపిస్తున్నాయి....... ఏది ఏమైనా బాధితులకు న్యాయం చేయాల్సిన ఆ అధికారి కాసులకు ఆశపడి కేసులను నీరుగారుస్తున్నారని పలువురు బాధితులు తమ ఆవేధనను బహిరంగంగానే ఆరోపిస్తున్నారు..... ఏది ఏమైనప్పటికి ఆ పోలీస్ అధికారిపై పట్టణంలో వినిపిస్తున్న ఆరోపణలలో నిజమెంతో అబద్ధమెంతో జిల్లా పోలీస్ అధికారి తన విచారణలో తెల్చాల్సి ఉంది.......

## టిపిసిసి ఉపాధ్యక్షుడిని కలిసిన నాయకులు



**సూర్యాపేట టౌన్ ఆగస్టు 14 మనం న్యూస్:** టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు నరేందర్‌రెడ్డిని సోమవారం కాం గ్రెస్ పార్టీ టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్‌రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ పెద్దిరెడ్డి రాజాలు కలిశారు. వీరితో పాటు నాయకులు శనగాని రాంబాబు, వెంకన్న, నేరేళ్ల మధు, సాజీత్ ఖాన్‌లు ఉన్నారు. ఈ సందర్భంగా నరేందర్‌రెడ్డి ఇటివల పార్టీలో చేరిన నాయకులకు అభినందనలు తెలిపారు.

**నూతన వాహనాన్ని ప్రారంభించిన రేవంత్‌రెడ్డి**

కాంగ్రెస్ పార్టీకి చెందిన సీనియర్ నాయకుడు శనగాని రాంబాబు గౌడ్ నూతన ఇన్నోవ వాహానాన్ని హైదారాబాద్‌లో తెలంగాణ పిసిసి అధ్యక్షుడు ఎనముల రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాంబాబు గౌడ్‌కు శుభకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్‌రెడ్డి, పెద్ది రెడ్డి రాజా, నేరేళ్ల మధు, సాజిత్ ఖాన్, ధరవాత్ వెంకన్న నాయక్ తదితరులు పాల్గోన్నారు.

## డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల శిలఫలకం వద్ద కాంగ్రెస్ నిరసన



**తిరుమలగిరి ఆగస్టు 14 మనం న్యూస్:** మండల పరిధిలోని వెలిశాల గ్రామంలో గతంల డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల నిర్మాణం కోసం శంకుస్థాపన చేసిన శిలఫకలం వద్ద క్రాంగెస్ పార్టీ నాయకులు సోమవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు నరేష్ మాట్లాడుతూ..... గతంలో ప్రభుత్వం కొనుగోలు చేసిన 4 ఎకరాల స్థలంలో బిఆర్ఎస్ ప్రభుత్వం పేదలకు రెండు పడకల ఇండ్లు నిర్మిస్తామని హమి ఇచ్చి మోసం చేసిందని అన్నారు. ఇప్పుడు గృహలక్ష్మి పేరుతో మరో మోసానికి తెర లేపిందని, దీనిని ప్రజలు ఎవ్వరు నమ్మవద్దని సూచించారు. కేసిఆర్ కుటుంబం వంద కోట్లతో వంద గదులను నిర్మించుకుని ప్రగతి భవన్‌లో నివసిస్తు వైభోగాలను అనుభవిస్తుంటే పేద ప్రజలు మాత్రం రూ. 3 లక్షలలో ఇండ్లు ఎలా నిర్మించుకుంటారని ప్రశ్నించారు. ఈ నిరసనలో నాయకులు హఫీజ్, వీరేష్, జమ్మిలాల్, మల్లయ్య, ప్రేమ్, ప్రసాద్, చిలుక లక్ష్మి, అశోక్, శ్రీను, మల్లేష్, సోమనర్సయ, రాకేష్, మహేష్, రాజశేఖర్, తదితరులు పాల్గోన్నారు.

## వేగవంతంగా పనులను పరిష్కరించాలి



**తిరుమల గిరి ఆగస్టు14 మనం న్యూస్:** ప్రజల సమస్యలను వేగవంతంగా పరిష్కరించేఐదుకు ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ఉంటుందని ఎమ్మార్వో రమణరెడ్డి అన్నారు. సోమవారం గ్రీవెన్స్ డే లో భాగంగా బాధితుల నుండి ధరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... ప్రజలు ఏ సమస్య ఉన్న పరిష్కారం కోసం నేరుగా వచ్చి కార్యలయంలో పిర్యాధు చేయవచ్చునని, అంతేకాకుండా ప్రజావాణి కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు హజరవుతారని దీంతో పరిష్కారం త్వరితగతిన జరుగుతుందని, సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు, ఎంపిఓమారయ్య, వివిధ శాఖ అధికారులు తదితరులు పాల్గోన్నారు.

## సాగర్ ఎడమకాలువకు నీటిని విడుదల చేయాలి




**హుజూర్‌నగర్, ఆగస్టు14,మనంన్యూస్:** సాగర్ ప్రాజెక్ట్‌లో 518అడుగుల నీటిమట్టం ఉందని వెంటనే సాగర్ ఎడమ కాలువ నీటిని విడుదల చేయాలని రైతు, వ్యవసాయ, కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు నాగారపు పాండు, పల్లె వెంకట్‌రెడ్డిలు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఎడమ కాలువ పరిధిలోని హుజూర్‌నగర్ నియోజకవర్గంలో 25వేల ఏకరాలు పైన ఆయకట్టు బోర్లు, బావుల క్రింద వరిపంటలు సాగుచేస్తున్నారని, ఎండలు తీవ్రంగా ఉండటంతో బోర్లు, బావుల్లో నీరు 2,3 గంటలకే అడుగంటి పోతున్నాయన్నారు. సాగర్‌డ్యాంలో 500అడుగుల లోపు నీరు ఉన్నప్పుడు సాగునీరు విడుదల చేసిన సందర్భంగా గుర్తు చేశారు. రైతులు వర్షాలకై ఆకాశం వైపు, సాగర్ నీటి విడుదల కై ప్రభుత్వం వైపు చూస్తున్నారని, ఈ వారంలో నీటిని విడుదల చేయకుంటే బోర్లు, బావులు పూర్తి అడుగంటిపోయి వేసిన పంటలు ఎండిపోయే పరిస్థితి వస్తుందని ప్రభుత్వం రైతాంగ పరిస్థితిని అర్థం చేసుకుని వెంటనే నీటిని విడుదల చేయాలన్నారు. అనంతరం ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి ఆర్డీవో జగ దీశ్వర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతుసంఘం, వ్యవసాయ, కార్మిక, సీఐటీయూసీ సంఘం నాయకులు పోషనబోయిన హుస్సేన్, రేపాకుల మురళి, తుమ్మకొమ్మ యోన, శీలం శ్రీను, పాశం వీరబాబు, పిన్నపరెడ్డి వెంకట్‌రెడ్డి, వెంకన్న, వెంకటనారాయణ, చిన్నం వీరమల్లు, వీరస్వామి, వెంకన్న, నర్సింహచారి, రాములు, భిక్షం, వెంకటయ్య, శంబయ్య, సైదులు, గోపి, ఆరవింద్, శంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## నాసిరకం చేప పిల్లలను పంపిణి చేశారు



**సూర్యాపేట టౌన్ ఆగస్టు 14 మనం న్యూస్:** గత సంవత్సరంలో 2, 3 ఎంఎం సైజులో ఉండే చేపలను పంపిణి చేయకుండా నాసిరకం చేప పిల్లలను డిసెంబర్ నెలలో పంపిణి చేయడంతో తీవ్ర ఇబ్బందులను ఎదుర్కోన్నామంటు మెపా సంఘం నాయకులు విమర్శించారు. సోమవారం ఆ సంఘం జిల్లా కేంద్రంలోని కార్యాయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ఇటివల కురిసిన వర్షాలకు చెరువులు, కుంటలు నిండి అలుగులు, కట్టలు తెగిపోవడంతో నష్టపోయామని పేర్కోన్నారు. మత్స్యకారుల జీవితాలు మార్పు చేందాలంటే వెంటనే చేప పిల్లలను పంపిణి చేయాలని, టెండ ర్లు, కాంట్రాక్టర్లు మోసం చేయనీయకుండా చూడాల ని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం అధ్యక్షుడు కోల కరుణాకర్, సభ్యులు నాగరాజు, వెంకన్న, మహేష్, సతీష్, మురళీ, ఉపేందర్ తదితరులు పాల్గోన్నారు.

## తండ్రి మృతదేహంపై రోదిస్తు కూతురు మృతి



**తిరుమలగిరి ఆగస్టు 14 మనం న్యూస్:** మండల కేంద్రానికి చెందిన మద్దెల వీరయ్య(85) సోమవారం మృతి చెందాడు. ఆయన మరణ వార్త తెలుసుకుని వచ్చిన మోతక్కూర్‌లో ఉంటున్న కూతురు బుగ్గ వీరమ్మ(60) తండ్రి మృత దేహంపై పడి రోదిస్తు గుండెపోటు రావడంతో మృతి చెందింది. తండ్రి కూతురుల మృతితో ఆ ఇంట్లో విషాద చాయాలు అలుముకున్నాయి.

# గ్రామాలలో పంచాయతీ కార్యదర్శుల పని తీరుపై జిల్లా అదనపు కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

**పెన్‌పహాడ్, ఆగస్టు14(మనం న్యూస్):** మండల పరిధిలోని అనంతారం గ్రామంలో సోమవారం జిల్లా అదనపు కలెక్టర్ సీహెచ్ ప్రియాంక ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈసందర్భంగా మండలంలో విధుల్లో చేరి నాలుగు సంవత్సరాలు పూర్తి చేసుకున్న గ్రామ పంచాయతీ కార్యదర్శిలు పని తీరుపై అంచనా వేసేందుకు గ్రామాల అభివృద్ధిలో భాగంగా ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శిల పని తీరుపై జిల్లాలోని ఇప్పటి వరకు ఆరు గ్రామ పంచాయతీలను తనిఖీ చేయడం జరిగిందన్నారు. గ్రామంలో హరితహారంలో నాటిన మొక్కలను ఏవిధంగా సంరక్షణ చేశారు అనే దానిపై పల్లె ప్రకృతి వనాలు, వైకుంఠధామం వన నర్సరీల నిర్వహణపై ఇంటి పన్నుల వసుల పురోగతిపై గ్రామంలో పుట్టిన వారు చనిపోయిన రికార్డుల నమోదు పంచాయతీ కార్యదర్శిని అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో రోడ్డు, మురుగు కాలువల శుభ్రత, చెత్త సేకరణ తనిఖీ చేశారు. గ్రామంలో క్రీడా ప్రాంగణాలను తనిఖీ నిర్వహించారు. ఈకార్యక్రమంలో జిల్లా పంచాయతీరాజ్ శాఖ అధికారి యాదయ్య, జిల్లా ఫారెస్ట్ అధికారి సతీష్, ఎంపీడీవో శ్రీనివాస్, ఎస్ఐ నర్సింగ్ వెంకన్నగౌడ ఎంపీవో నరేష్, సర్పంచ్‌లు బైరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ఏపీఓ రవి, ఏపీఎం అజయ్, మామిడి పరందములు, పంచాయతీ కార్యదర్శి రాజేష్, ఫీల్డ్ అసిస్టెంట్ బేగం తదితరులు పాల్గొన్నారు.



# కుష్ఠువ్యాధి నిర్ధారణపై అవగాహన



**తిరుమలగిరి, ఆగస్టు14(మనం న్యూస్):** ఈనెల 16వ తేది నుండి 31వ తేది వరకు నిర్వహించే (ఎల్‌సిడిసి) కుష్ఠ వ్యాధి కేసుల అనుమానిత నిర్ధారణ కార్యక్రమం మండలం జరుగుతుందని డాక్టర్ మల్లెల వందన చెప్పారు. సోమవారం ప్రభుత్వా ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య సిబ్బందికి ఆశకార్యకర్తలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఇంటింటికి ఆశకార్యకర్తలు వెళ్లి స్పర్శ లేని రాగి రంగు మచ్చలను గుర్తించి వారికి యం.డి.టి ద్వారా వైద్యం అందించిట్లయితే కుష్ఠ వ్యాధి నుండి పూర్తిగా నయం అవుతుందని తెలిపారు. ప్రజలు వారికి సహకరించాలని కోరారు. ఈకార్యక్రమంలో సీహెచ్‌వో మాలోతు బిచ్చునాయక్, సూపర్‌వైజర్ రామచంద్రు, స్వరూపకుమారి, పల్లె దవాఖానా డాక్టర్లు ఆరోగ్య సిబ్బంది, ఆశకార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతులకు పెరటికోళ్లు పంపిణీ



**గరిడేపల్లి,ఆగస్టు14, మనంన్యూస్:** మండల పరిధిలోని గ డ్డిపల్లి ఐసిఏఆర్ అటారీ కేవికేలో హైదరాబాద్ వారి ఆర్థిక సహకారంతో షెడ్యూల్ కులాలకు చెందిన రైతులకు పెరటికోళ్ళ పంపిణీ కార్యక్రమం నిర్వహించనట్లు కేవికే ఇంఛార్జ్ కో ఆర్డినేటర్ బి. లవకుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా నిరుపేదలకు పెరటికోళ్ల పెంపకం ద్వారా ఆర్థిక అభివృద్ధి సాధించవచ్చునని తెలిపారు. భూమి లేని రైతులు ఈ పెరటి కోళ్ళను పెంచుకోవడం ద్వారా మంచి పోషకాహారం లభించడమే కాకుండా గుడ్ల ఉత్పత్తి, మాంసపు ఉత్పత్తిని సాధించడంతో పాటు సొంతంగా వాడుకోవడము, వాటిని అమ్మడం ద్వారా ఆర్థికంగా ఎదగవచ్చని తెలిపారు. షెడ్యూల్ కులాల ఉప ప్రణాళికలో భాగంగా ఎంపిక చేసిన రైతులకు ఈ పెరటి కోళ్ళను ఉచితంగా అందజేయడం జరుగుతుందన్నారు. అలాగే వాటి ఆహారంకై తీసుకోవాల్సిన చర్యలపై వివరించారు. ఈ కార్యక్రమంలో కేవికే శాస్త్రవేత్తలు నరేష్, డి. నరేష్, ఆదర్శ్, కిరణ్, మాధురి, రైతులు పాల్గొన్నారు.

# హైహోమ్ ప్రతిపాధించిన ఒకే రోజు 3 ప్రజాభిప్రాయ సేకరణలు

## 3 నోటిఫికేషన్లను రీ షెడ్యుల్ చేయాలి : న్యాయవాధి కమతం నాగార్జున

**సూర్యాపేట, ఆగస్టు14(మనం న్యూస్):** సూర్యాపేట జిల్లా మేళ్లచెరువులో ఈనెల 31న తెలంగాణ రాష్ట్ర కాలుష్య మండలి ఆధ్వర్యంలో హైహోమ్ సిమెంట్స్ ఇండస్ట్రీస్ ప్రతిపాధించిన యూడు ప్రాజెక్టుల పర్యావరణ ప్రజాభిప్రాయసేకరణలను రీ షెడ్యుల్ చేయాలని స్థానిక న్యాయవాధి కమతం నాగార్జున కోరారు. ఈమేరకు సోమవారం గ్రీవెన్స్‌డే సందర్బంగా జిల్లా అదనపు కలెక్టర్‌ను కలిసి ఆయన ఫిర్యాదు చేశారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ ఆగస్టు 31న ఉదయం 10.30 గంటల చౌటపల్లి-2 మైన్స్‌కు సంబంధించిన మైనింగ్ సామర్ధ్యాన్ని పెంపునకు మధ్యాహ్నం 12.30 నిమిషాలకు మేళ్లచెరువు చౌటుపల్లి మైన్స్ క్రమబద్దీకరణ కోసం మధ్యాహ్నం 3.00 గంటలకు రూ. 1450కోట్లు వ్యయంతో ఏర్పాటు చేయనున్న యూనిట్-4 విస్తరణ ప్రాజెక్ట్ కోసం ఒకే రోజు 3 పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణకు ప్రభుత్వం ఇటీవల నోటిపికేషన్ జారీ చేసిందన్నారు. ఈమూడు నోటిఫకేషన్ ఈఐఏ నిబంధనలకు విరుద్దంగా ఉన్నాయన్నారు. 3ప్రాజెక్టులకు సంబంధించిన వివరాలు సైతం లోపాబయిష్ఠంగా ఉన్నాయన్నారు. ప్రాజెక్టులు ప్రతిపాధించిన భూములపై కోర్టులో కేసులు పెండింగ్ ఉన్నాయని కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. ప్రాజెక్టు ప్రతిపాధిత భూముల్లో సీలంగ్ ప్రభుత్వ భూదాన్ భూములు ఉన్నాయన్నారు. ఇప్పటి వరకు దేశంలో ఎక్కడ కూడా ఒకేరోజు ఒకే పరిశ్రమకు చెందిన 3పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణలు ఒకే గ్రామ పంచాయతీ పరిధిలో నిర్వహించలేద న్నారు.హైహోం మూడు ప్రాజెక్టుల కోసం జారీ చేసిన నోటిఫికేషన్ పర్యావరణ చట్టాలకు విరుద్ధమని కలెక్టర్ దృష్టికి తీసుకవచ్చారు. ప్రజాభిప్రాయ సేకరణలో ప్రజలు తమ అభిప్రాయాలను అభ్యం తరాలను సూచనలను స్వేచ్ఛగా నిర్బందం లేకుండా వ్యక్తపరిచే అవకాశం కల్పించాలన్నారు. గతంలో ప్రజాభిప్రాయ సేకరణలో ప్రజలు వెల్లడించిన సూచనలు, అభ్యంతరాల మేరకు ఎంఈఓఈఎఫ్ నిర్ణయాలు తీసుకుందని గుర్తు చేశారు. కావున మూడు ప్రాజెక్టులకు వేరువేరుగా కాలపరిమిత లేకుండా ప్రజాభిప్రాయ సేకరణలను నిర్వహించా లని కలెక్టర్‌ను కోరారు. ఇటీవల దారి చేసిన మూడు నోటిషికేషన్లను రద్దుపరిచి వేరువేరుగా మరో నోటిఫికేషన్ విడుదల చేయాలని కోరారు. ఫిర్యాదు లను స్వీకరించిన అదనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డి తదుపరి నిర్ణయం ప్రకటించనున్నట్లు తెలిపారు.

# ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

## - అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి



**భువనగిరి, ఆగస్టు 14 (మనం న్యూస్) :** సోమవారం నాడు జిల్లా కలెక్టరేటు సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టరు జి.వీరారెడ్డి, జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టరు భాస్కరరావు ప్రజల నుండి 26 ఫిర్యాదులను స్వీకరించారు. ఇందులో రెవెన్యూ శాఖ 16, గ్రామోణాభివృద్ధి 5, మున్సిపాలిటీలు 2, గిరిజన సంక్షేమం, విద్యుత్ శాఖ, విద్యాశాఖ ఒక్కొక్కటి చొప్పున ఉన్నాయి. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి పద్మజారాణి, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# పోలీస్ గ్రీవేన్స్ లో పలు ఫిర్యాదులను పరిశీలించిన జిల్లా ఎస్పీ కె.అపూర్వ రావు

## - ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

## - బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా పనిచేయాలి



**నల్గొండ ఆగస్టు- 14 (మనం ప్రతినిధి ):** ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా ఈ రోజు జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 35 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు. ఈ రోజు వచ్చిన పిర్యాదులు భూ సమస్యలు, భార్య భర్తల మధ్య విభేదాలు, ఫైనాన్స్ సమస్యల పైన పిర్యాదులు రావడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని, ఫిర్యాదుదారునికి భరోసా,నమ్మకం కలిగించాలని అన్నారు. ఎవరైనా చట్టవ్యతిరకమైన చర్యలు చేస్తూ శాంతి భద్రతలకు భంగం కలిగించే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని అన్నారు. బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్ లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.

# భిన్నత్వంలో ఏకత్వం మన నినాదం

**హుజూర్‌నగర్,ఆగస్టు14,మనంన్యూస్:** భిన్నత్వంలో ఏకత్వం మనదేశ నినాదమని జాతీయ మహిళ సమాఖ్య జిల్లా కార్యదర్శి దేవరం మల్లీశ్వరి అన్నారు. సోమవారం దేశంలో మైనార్టీలపై జరుగుతున్న దాడులకు నిరసనగా కొవ్వత్తుల వెలుగులతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... దేశ స్వాతంత్ర్య పోరాటంలో అన్ని వర్గాల ప్రజలు పాలు పంచుకున్నారన్నారు. హిందూ, ముస్లీం ఐక్యమత్యం ఏనాటి నుండో కొనసాగుతుందన్నారు. బీజేపీ పాలనలో ముస్లీంపై ద్వేషాన్ని పెంచేలా చర్యలు తీసుకోవడం దుదదృష్టకరమన్నారు. భారతదేశం లాంటి పెద్ద దేశంలో వైషమ్యాలు రగిల్చేలా బీజేపీ రాజకీయం చేయడం భవిష్యత్తులో దేశానికి ఎంతో ప్రమాధకరమన్నారు. ఇటువంటి పరిస్థితుల నుండి బయటపడాలంటే బీజేపీకి ఓటుతో ప్రజలు బుద్ధి చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ మహిళా సమాఖ్య పట్టణ అధ్యక్షురాలు దేవరం సుజాత, సోమగాని లక్ష్మమ్మ, పాలకూరి మమత, షేక్. రేష్మా, ప్రమీల, పశ్య వీణ, చెనగాని రామనర్సమ్మ, ముస్కుల రాములమ్మ, చెనగాని జ్యోతి, లక్ష్మి, దుర్గా, రాధలు పాల్గొన్నారు.

# కోదాడ నియోజకవర్గ ప్రజలకు రుణపడి ఉంటా

## :నియోజకవర్గ ప్రజల ఆశీస్సులు అన్నివేళలా ఉండాలి:ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్

**కోదాడ,ఆగష్టు 14మనం న్యూస్:** నా జన్మదినం సందర్భంగా ఆశీస్సులు అందించిన కోదాడ నియోజకవర్గ ప్రజానీకానికి జన్మజన్మల రుణపడి ఉంటానని కోదాడ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. సోమవారం ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు ఎమ్మెల్యే క్యాంపుకారంలో ఘనంగా నిర్వహించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ..... నియోజకవర్గ వ్యాప్తంగా అన్నదానాలు,మొక్కలు నాటే కార్యక్రమాలు ప్రభుత్వ పాఠశాలల్లో పుస్తకాల పంపిణీ దేవాలయాల్లో ప్రత్యేక పూజలు వైద్యశాలల్లో పండ్లు పంపిణీ వంటి సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.నాపై అభిమానాన్ని చాటుతూ కార్యక్రమాలు నిర్వహించిన పార్టీ నాయకులకు కార్యకర్తలకు అభిమానులకు మిత్రులకు శ్రేయోభిలాషులకు ప్రత్యేక వందనాలు తెలిపారు.నియోజకవర్గ ప్రజలు చూపిన అభిమానానికి తన జన్మ సార్థకమైందన్నారు. నియోజ కవర్గ ప్రజలకు తనకున్న బంధం పేగు బంధం కంటే ఎక్కువగా ఉందని ఆనంద భాష్పాలు కార్చారు. నియోజకవర్గ ప్రజల ఆశీస్సులు అన్నివేళలా ఉండాలని ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని కోరారు ప్రజల కోసం నిరంతరం దేశ సరిహద్దుల్లో సైనికుని మాదిరిగా కాపలా కాస్తానన్నారు. అనునిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజలకు పాల్పంచుకుంటూ అండగా నిలబడతానని అందరి ఆశీస్సులతో నిండు నూరేళ్ల ప్రజలే కుటుంబంగా భావించి జీవిస్తానని చెప్పారు.నియోజకవర్గ వ్యాప్తంగా మండల కేంద్రాల్లో గ్రామాలలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించిన కార్యకర్తలకు, అభిమానులకు, నాయకులకు ప్రజాప్రతినిధులకు ధన్యవాదాలు తెలిపారు.



## ఆర్థిక సహాయం అందజేసిన గుత్తా అమిత్ రెడ్డి



**మునుగోడు ఆగష్టు14(మనం న్యూస్) :**మండలం కేంద్రంలోని కవలాపురం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు జెట్టి గణేష్ ముదిరాజ్ తండ్రి జెట్టి యాదయ్య ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ మృతిచెందారు విషయం తెలుసుకున్న గుత్తా వెంకట్ రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి వారి నివాసానికి వెళ్లి సోమవారం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు అన%శీ% తరం మృతిని కుటుంబ ఆర్థిక పరిస్థితుల రీత్యా కుటుంబ సభ్యులకు రూ.20,000లు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప్పరబోయిన వెంకటయ్య, ఉప్పరబోయిన నరసింహ గారు, జెట్టి మహేష్, నరసింహ గారు ఉన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**చిట్యాల, ఆగస్ట్ 14(మనం న్యూస్ ):** వెలిమినేడు గ్రామంలోని 10వ వార్డుకి చెందిన మేడి యాదగిరి మరణించగా వారి దశదిన కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి ,వారి కుటుంబాన్ని పరామర్శించి 5000 రూపాయల ఆర్థిక సహాయం అందచేసిన అంతటి.పారిజాత నర్సింహ, ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ధర్మ సమాజ్ పార్టీ ఆవిర్భవ సభను జయప్రదం చేయాలి



**అడవిదేవులపల్లి, ఆగష్టు 14, (మనం న్యూస్ ):** ధర్మసమాజ్ పార్టీ ఆవిర్భవ సభను జయప్రదం చేయాలని ధర్మ సమాజ్ పార్టీ అడవిదేవులపల్లి మండల నాయకులు బొలెంపల్లి చిన్ని మహారాజ్ అన్నారు.ఈ సందర్భంగా సోమవారం మండలంకేంద్రం లో ఆయన మాట్లాడుతూ సంబంధ కులాల తరపున రాజకీయ సమరానికి సిద్ధమవుతున్న జిల్లా ఆవిర్భవ సభ ఈనెల 16 తేదీన నల్గొండ క్లాక్ టవర్ లో నిర్వహించనున్నట్లు ఆయన అన్నారు. బీసీ ఎస్సీ ఎస్టీ ముస్లిం మైనార్టీలు అధిక సంఖ్యలో హాజరై సభను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో అడవిదేవులపల్లి మండల నాయకులు బొల్లెంపల్లి చిన్ని మహారాజ్,సైదులు మహారాజ్, దేవేందర్,మల్లికార్జున,నరేష్, పాల్గొన్నారు.

## జర్నలిస్టుల ఆధ్వర్యంలో ఘనంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు





**కోదాడ,ఆగష్టు 14 మనం న్యూస్:** కోదాడ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ జన్మదిన వేడుకలను జర్నలిస్టుల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కారింగుల అంజన్ గౌడ్, టీయూడబ్ల్యూజే హెచ్ 143 యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి హరికిషన్ ,నియోజకవర్గ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు పడిశాల రఘు ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ తో కేక్ కట్ చేయించారు.అనంతరం జర్నలిస్టు మిత్రులు పూల బొకేలు ఎమ్మెల్యేకు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు కోదాడ అభివృద్ధిలో జర్నలిస్టుల పాత్ర కీలకమని,సమస్యలు ఏమైనా ఉంటే నా దృష్టికి తీసుకువచ్చి వాటి పరిష్కారం దిశగా అడుగులు వేసి కోదాడ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు అయ్యారని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నారు. జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయంగా ఇళ్ల స్థలాలు కేటాయించినందుకు జర్నలిస్టు మిత్రులు ఎమ్మెల్యేకు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కోట రాంబాబు,వెనబోయిన పూర్ణచంద్రరావు,సోమపంగు గణేష్,కుడుముల సైదులు,జూలూరి వీరభద్రం,మరికంటి లక్ష్మణ్,వెంకన్న,చెరుకుపల్లి శ్రీకాంత్,తోటపల్లి నాగరాజు,తంగళ్ళపల్లి లక్ష్మణ్,గంధం వెంకటనారాయణ,చింతలపాటి సురేష్,మాతంగి సైదులు,చీమశేఖర్,లక్ష్మీనారాయణ, నరేష్,బసవయ్య,మల్లయ్య,శ్రీను,సతీష్,లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## అనిల్ కుమార్ రెడ్డి ని కలిసిన నవీన్ గౌడ్



**వలిగొండ, ఆగష్టు 14 (మనం న్యూస్):** బీఆర్ఎస్ పార్టీలో చేరిన యాదాద్రి భువనగిరి జిల్లా కు చెందిన రాష్ట్ర నాయకులు కుంభం అనిల్ కుమార్ రెడ్డిని సోమవారం బీఆర్ఎస్ వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బూరుగు నవీన్ గౌడ్ కలిసి బీఆర్ఎస్ పార్టీలో చేరిన సందర్భంగా అనిల్ కుమార్ రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేసి రాబోయే రోజుల్లో ఆయన ఉన్నత పదవుల్లో కొనసాగాలని కోరారు.

## కేంద్రీయ విద్యాలయంలో సమస్యలను పరిష్కరించాలి



**భువనగిరి, ఆగష్టు 14 (మనం న్యూస్):** భువనగిరి పట్టణంలోని కేంద్రీయ విద్యాలయంలో 2023-24 సంవత్సరాకి గాను ఏప్రిల్ నెల నుండి క్లాసులు మొదలు కావడం జరిగింది. అప్పటినుండి ఇప్పటివరకు 9, 10 ఉన్నత తరగతి విద్యార్థులకు మాథ్స్, సైన్స్ టీచర్లు లేకపోవడంతో పిల్లలు ఆందోళన చెందుతున్నారని, అదేవిధంగా గత కొన్ని సంవత్సరాల నుంచి పేరెంట్స్ మీటింగ్ ను ప్రిన్సిపాల్ ఇంతవరకు కండక్ట్ చేయలేదని, ఇప్పటినుండి అయినా ప్రతి నెలలో ఒకరోజు పేరెంట్స్ మీటింగ్ పెట్టాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుచున్నారు. ఇప్పుడు ఉన్న స్కూల్లో టాయిలెట్స్ సరిగ్గా లేకపోవడంతో పిల్లలు రోజు అనేక ఇబ్బందులు పడడం జరుగుతున్నదని, రోజు తీసుకపోయిన వాటర్ బాటిల్లను తిరిగి తీసుకురావడం, వాటర్ ఎందుకు తాగుతలేరని అడిగినప్పుడు వాటర్ తాగితే బాత్రూం పోవాల్సి వస్తుంది కావున బాత్రూం సరిగ్గా లేదని చెప్పడం జరుగుతుంది. అదేవిధంగా ప్లే గ్రౌండ్ లో గడ్డి చెట్లు ఉండడం చేత పాములు తిరుగుతున్నాయని, పిల్లలు ఆటలాడుకునే విధంగా ప్లే గ్రౌండ్ తయారు చేయించాలని, ప్రిన్సిపాల్ బాధ్యతా రహితంగా పనిచేయడం వలన విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను దృష్టిలో పెట్టుకొని ప్రిన్సిపాల్ ను ఇక్కడి నుంచి బదిలీ చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరడం జరిగింది. అదేవిధంగా ప్రైమరీ సెక్షన్ నుంచి హయ్యర్ సెక్షన్ వరకు సబ్జెక్టు వారిగా టీచర్లను నియమించాలని, పిల్లల తల్లిదండ్రులతో ప్రిన్సిపల్ సబ్జెక్టు టీచర్లతో మీటింగ్ పెట్టించాలని, కేంద్రీయ విద్యాలయంలో పేరెంట్స్ కమిటీ ఏర్పాటు చేయాలని, బైపాస్ లో నిర్మించిన శాశ్వత భవనానికి సర్వీసు రోడ్డును ఏర్పాటు చేసి అతి త్వరలోనే కొత్త స్కూల్ భవనాన్ని అందుబాటులోకి తేవాలని విన్నవించడం జరిగింది. అదేవిధంగా పిల్లలకు టీచర్లు హోంవర్క్ ను వాట్సాప్ లో కాక డైరీలో రాయించడం చేయాలని కోరారు. కేంద్రీయ విద్యాలయం లో విద్యార్థినీ, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై సోమవారం విద్యార్థుల తల్లిదండ్రులు జిల్లా కలెక్టర్ ను కలిసి మెమొరాండం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలిండియా పేరెంట్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కొడారి వెంకటేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి పిన్నింటి స్టాన్లీ, ఎండి హమీద్, గాండ్ల వెంకటేష్, శ్రీనివాసరావు, సరిత, సమత, హైమా, పిన్నింటి సరోజనా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం



**త్రిపురారం,ఆగష్టు 14 మనం న్యూస్:** గ్రామ సర్పంచి ఆర్థిక సాయం అనుముల శ్రీనివాసరెడ్డిలి త్రిపురారం గ్రామ పంచాయితీ, దుబ్బ పరిధిలో నివాసం ఉన్నటువంటి, ఉండి కోటి, క్రిష్టమ్మా గారు స్వర్గస్తులు అయినారు, వారి కుటుంబాన్ని పరామర్శించిన 5000, రూపాయల ఆర్థిక సహాయం చేసిన, స్థానిక సర్పంచ్ అనుముల శ్రీనివాస్ రెడ్డి, వారి తో పాటు అనుముల బాలయ్య, అనుముల సోమయ్య, అనుముల, పాండు, మేకల కాశయ్య, తదితరులు ఉన్నారు.

## రిజిస్ట్రేషన్ కోరకు వచ్చి అనంతలోకాలకి



**మునుగోడు ఆగష్టు14 (మనం న్యూస్):** మండల పరిధిలోని ఇప్పర్తి గ్రామానికి చెందిన మహేశ్వరం పెద్ద నరసింహ (80) తన పేరు మీద ఉన్న 32 గుంటల భూమిని పెద్దకొడుకు కుమారుడు నరసింహకు రిజిస్ట్రేషన్ చేసేందుకు సోమవారం మునుగోడు తహసీల్దార్ కార్యాలయానికి వచ్చారు. రిజిస్ట్రేషన్ కోరకు సంతకం చేసేందుకు రిజిస్టర్ దగ్గరికి వెళ్లి స్పృహ కూలిపోయి పడిపోయాడు. వెంటనే కుటుంబ సభ్యులు స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు.

# కుక్కల బాబోయ్ కుక్కలు...

**జంగారెడ్డిగూడెంలో హడలెత్తిస్తున్న కుక్కలు**
**- కుక్కల దాడిలో గ్రామంలో 11 గొర్రెల మృత్యువాత**
**-పట్టుకొని బయట వదలాలని అంటున్న గ్రామ ప్రజలు**
**- కుక్కలను చంపొద్దు అంటున్నా జంట ప్రేమికులు**



**నల్గొండ ఆగస్టు 14( మనం ప్రతినిధి ) :** నల్గొండ జిల్లా తిప్పర్తి మండలం జంగారెడ్డిగూడెం గ్రామంలో కుక్కలు మనుషుల పైన జంతువుల పైన దాడులు చేస్తున్నాయి. జనం బయటికి వెళ్లాలంటే భయపడాల్సిన పరిస్థితి ఏర్పడింది. గ్రామంలో చిన్నవి పెద్దవి అన్ని కుక్కలు కలిపి 250 వరకు ఉన్నాయి. గ్రామ జనాభాతో సమానంగా పే రుగుతున్న కుక్కలను చూసి గ్రామ ప్రజలు ఆశ్చర్యపోతున్నారు.

**- కుక్కల దాడులో 11 గొర్రెల మృత్యువాత**

జంగారెడ్డిగూడెంలో తరచుగా కుక్కలు మనుషుల పైననే కాకుండా జంతువుల పైన కూడా దాడులు చేస్తున్నాయి. గత వారంలో గ్రామానికి చెందిన మచ్చ పోతుల సోమయ్య తన ఇంట్లో నిద్రిస్తున్న సమయంలో షెడ్డులో ఉన్న గొర్రెలపై కుక్కల గుంపు దాడి చేసి నాలుగు గొర్రెలను చంపాయి. గత నెలలో కుక్కల వంపు దాడి చేసి ఏడు గొర్రెలను వాటి పిల్లలను చంపాయి. దీంతో గ్రామంలో గొర్రెలను మేకలను ఇతర పశువులను బయటికి తీసుకొని రావాలంటేనే గ్రామంలోని రైతులు భయపడుతున్నారు . గ్రామంలోని గొర్రెలు చనిపోతూ ఉండడంతో వేల రూపాయల నష్టం వస్తుందని గొర్రెల యజమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కుక్కల సంతాతి కూడా రోజురోజుకు పెరుగుతూ పోతున్నది. గ్రాములు చిన్న పిల్లలు ఒంటరిగా బడికి వెళ్లాలంటేనే భయపడాల్సిన పరిస్థితి ఏర్పడింది. గత సంవత్సరం హైదరాబాదులో కూడా ఒక చిన్న అమ్మాయి ఒంటరిగా షాపు వెళుతున్న సమయంలో కుక్కలు దాడి చేసి అమ్మాయిని చంపేసిన సంఘటన వుంది.

**కుక్కకాటుకు వైద్యానికి 1500 రూపాయల ఖర్చు**

జంగారెడ్డిగూడెం గ్రామంలో కుక్కలు అనేక మందిని కరిశాయి. ఒంటరిగా వెళ్తున్న చిన్న పిల్లలపై దాడులు చేసి కరుస్తున్నాయి. కుక్క కరిస్తే వైద్యం తీసుకోవడానికి ఇంజక్షన్లు వేయించుకోవడానికి జిల్లా కేంద్రమైన నల్గొండకు రావలసిన పరిస్థితి ఉన్నది. జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రిలో సూది మందు లేకపోతే ప్రైవేటు ఆసుపత్రికి వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది.



కుక్కగాటు వేస్తే ఒక ఇంజక్షన్ ధర 400 రూపాయల వరకు ఉన్నది. అలాంటి ఇంజక్షన్లు మూడు వరకు తీసుకోవాల్సి ఉంటుంది. పిచ్చికుక్క కాటు వేస్తే ఇంకా అదనంగా రెండు సూదులు తీసుకోవాల్సిన పరిస్థితి ఉన్నది. ఇంకా ప్రైవేట్ ఆస్పత్రిలో డాక్టర్ ఫీజు, మందులకు 500 రూపాయల వరకు అవుతున్నది. ఇంత జరుగుతున్న కుక్కలను పట్టుకొని ఊరు బయట వదిలి రావడం, వాటికి కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేయడం వంటి కార్యక్రమాలు ఏవి కూడా ప్రభుత్వం చేపట్టడం లేదు. గతంలో మున్సిపాలిటీలో గాని గ్రామపంచాయతీలో గాని కుక్కలు అధికంగా అవుతే చంపేసేవారు . ప్రస్తుతం జంతువు ప్రేమికులు వాటిని చంపవద్దని కోర్టుకు వెళ్లడంతో వాడిని చంపడం లేదు. కుక్క కాటు వేస్తే రేబిస్ వ్యాధి వచ్చే ప్రమాదం ఉంది దానితో పాటు చనిపోయే అవకాశం కూడా ఉన్నది. ఇప్పటికైనా అధికారులు దీనిపై స్పందించాల్సిన అవసరం ఉన్నది.

**- కుక్కలను చంపొద్దు, ఏనుగుల వెంకట్ రెడ్డి, జంతు ప్రేమికులు, అమ్మనబోలు గ్రామం**

సమస్త జీవరాసులలో కుక్కలు కూడా ఒకటి. వాడిని చంపడం పాపం. కుక్కల బతుకు ఏమో అవి బతుకుతున్నాయి వాటిని చంపే హక్కు మనకు లేదు... కుక్కల వల్ల నష్టం జరుగుతుంది అనుకుంటే వాడిని కుటుంబానియంత్రణ ఆపరేషన్లు చేయించాలి. లేకపోతే సంబంధిత మున్సిపాలి వారు గ్రామ పంచాయతీ వారు కుక్కలు పట్టుకొని ఊరికి దూరంగా వదిలిపెట్టి రావాలి. అంతేగాని చంపడం చేయవద్దు. జంతువులు కూడా ఈ భూమి మీద నివసించే హక్కు సమానంగా ఉంది వాటిని కాపాడవలసిన బాధ్యత మనందరి పైన ఉన్నది.

## బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి ని కలిసిన శేపూరి రవీందర్



**చిట్యాల,**
**ఆగస్ట్ 14(మనం న్యూస్ ):**
బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలసిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శెపురీ రవీందర్, వారి వెంట ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాస శ్రీనివాస్, బీజేపీ పట్టణ ప్రధాన కార్యదర్శి గంజి గోవర్ధన్, బీజేవైఎం నాయకులు పాకాల దినేష్ లు ఉన్నారు.

## అన్నదాన కార్యక్రమం



**త్రిపురారం,ఆగస్టు 14 మనం న్యూస్ :** త్రిపురారం మండలం మానవ సేవే మాధవ సేవలి అనే మన పాండురంగారెడ్డి ఈ రోజు బుసిరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యం నాగార్జున సాగర్ నియోజకవర్గం త్రిపురారం మండలంలో లి ఉండికోటి కృష్ణమ్మా అంజయ్య కాలం చెల్లించడం జరిగినది కావున బుసిరెడ్డి ఫౌండేషన్ తరుపున అన్నదాన కార్యక్రమం చేయడం జరిగినది. అదే విధంగ మన నియోజకవర్గం లో చనిపోయి ఆర్ధికంగా ఇబందివున్న నిరుపేద్ద కుటుంబానికి మన బుసిరెడ్డి ఫౌండేషన్ ఎల్లపుడు అన్నదానం చేయడానికి సిద్ధం గా ఉంటుంది సహాయం కోసం సంప్రదించ వలసిన లికాంటాక్ట్ నెంబర్ 91103 62628, 9346534535 బుసిరెడ్డి ఫౌండేషన్ సాగర్ నియోజకవర్గం కో - ఆర్డినేటర్ మండలి లింగయ్యలి.

## వేములపల్లి మండల తహసీల్దారుగా శ్రీనివాస శర్మ



**వేములపల్లి**
**ఆగస్టు 14( మనం న్యూస్):**
మండల తహసీల్దారుగా శ్రీనివాస్ శర్మ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఎన్నికల నేపథ్యం దృష్ట్యా చేపట్టిన బదిలీల్లో భాగంగా స్థానిక తహసిల్దార్ వెంకటేశం బదిలీ అయ్యారు. చండూర్ తహసిల్దార్ గా పనిచేస్తున్న శ్రీనివాసశర్మ వేములపల్లికి బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని రెవెన్యూ సమస్యలను పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు.

## గాంధీ సినిమాను విద్యార్థులతో కలిసి కూర్చుని వీక్షించిన అదనపు కలెక్టర్

**భువనగిరి,**
**ఆగస్టు 14 (మనం న్యూస్):**
గాంధీ సినిమాను అన్ని పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులు ఉచితంగా వీక్షించేలా ఏర్పాట్లు చేయడం జరిగిందని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టరు జి.వీరారెడ్డి తెలిపారు. సోమవారం నాడు భువనగిరి పట్టణంలోని వసుంధర సినిమా టాకీసులో విద్యార్థినీ విద్యార్థుల కోసం ప్రదర్శిస్తున్న గాంధీ సినిమాను ఆయన విద్యార్థులతో కలిసి కొద్దిసేపు వీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భారత స్వాతంత్ర్య వజ్రోత్సవాల ముగింపు ఉత్సవాల సందర్భంగా సోమవారం నుండి ఈనెల 24 వ తేదీ వరకు జిల్లాలోని సినిమా థియేటర్లలో జాతిపిత మహాత్మా గాంధీ చలన చిత్రాన్ని అన్ని ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల విద్యార్థులకు ఉచితంగా ప్రదర్శించడానికి అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని, సోమవారం భువనగిరి, వలిగొండ, చౌటుప్పల్, మోత్కూరు, రాజపేట, యాదగిరిగుట్ట లోని 8 థియేటర్లలో 3705 మంది విద్యార్థినీ విద్యార్థులు వీక్షించడం జరిగిందని తెలిపారు. ఈనెల 15, 20 తేదీలు ప్రభుత్వ సెలవులలో మినహాయించి ఈనెల 24 వ తేదీ వరకు ఉదయం 10.00 గంటల నుండి మధ్నాహ్నం 1.30 గంటల వరకు గాంధీ చిత్రం ఉచిత ప్రదర్శన ఉంటుం దని, ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల ఉపాధ్యాయులు, యాజమాన్యాలు తమ విద్యార్థులం దరూ చిత్రాన్ని వీక్షించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి, మండల అభివృద్ధి అధికారి నరేందర్ రెడ్డి, మండల విద్యాధికారి నాగవర్ధన్ రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.






## బావి మోటార్ స్టార్టర్ లను ధ్వంసం చేసిన దుండగులు...

**- కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్న బాధిత కౌలు రైతు...**



**ఆత్మకూరు (ఎం),**
**ఆగస్టు 14 (మనం న్యూస్):**
మండల కేంద్రానికి చెందిన కౌలు రైతు యెలగందుల పవన్ గత కొన్ని రోజులుగా ఆత్మకూరు మార్కెట్ యార్డు కామునిగూడెం రోడ్డు వైపు ఉన్న స్థానిక పట్టాదారు యాస పూలమ్మ పొలాన్ని కౌలుకు తీసుకొని వ్యవసాయం చేస్తున్న నేపథ్యంలో రెండు రోజుల క్రితం ఒక మోటార్ ఫ్యుజులు దొంగిలించగా మళ్ళీ ఆది వారం రాత్రి స్టార్టర్ బాక్స్ ను పూర్తిగా ధ్వంసం చేయడం జరిగింది అని ఇలా అయితే మేము కష్టపడి వేసిన వరి పంట పూర్తిగా నష్టపోయే ప్రమాదం ఉందని దయచేసి పోలీస్ అధికారులు సహకరించి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# ఎమ్మార్పీఎస్ జిల్లా సన్నాహక సదస్సును జయప్రదం చేయండి

## –ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు జిల్లా తిరుమలేష్ మాదిగ



**మర్రిగూడ, ఆగస్టు 14,మనం న్యూస్:** ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ లక్ష్యాన్ని సాధించుకోవడానికి ఈ నెల 17న మర్రిగూడ మండల కేంద్రంలో జరిగే సదస్సును జయప్రదం చేయాలని ప్రచారంలో భాగంగా మర్రిగూడ మండలం దామేర భీమనపల్లి గ్రామంలో ఏ కరపత్రాల ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు జిల్లా తిరుమలేష్ మాదిగ మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సాధించడం కోసం దేశంలో ఏ కులం చేయలేనంత పోరాటం మాదిగ బిడ్డలు చేస్తున్నరని అన్నారు. కానీ కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లనే సమస్య పరిష్కారం జరగడం లేదని అన్నారు. ఈ నెల 17న మునుగోడు నియోజకవర్గం మర్రిగూడ మండల కేంద్రంలో శ్రీ విజయ గార్డెన్స్ లో జరిగే ఎమ్మార్పీఎస్,ఎంఎస్పీ నల్గొండ జిల్లా సన్నాహక సదస్సుకు ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ హాజరుకానున్నారని అన్నారు. జిల్లాలోని వివిధ మండలాల నుంచి పెద్ద ఎత్తున తరలిరావాలి కోరారు. అదే విధంగా ఆగస్టు మూడవ వారం హైదరాబాద్ లో జరిగే మాదిగల విశ్వరూప మహాసభకు లక్షలాది మంది తరలివచ్చి విజయవంతం చేయాలి. మాదిగలంతా ఐక్యమత్యంతో ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మర్రిగూడ మండల అధ్యక్షుడు గ్యార శ్రీనివాస్ మాదిగ, మండల ఉపాధ్యక్షులు ముదిగొండ రమేష్ మాదిగ, వడ్డే రంజిత్ మాదిగ ,భీమనపల్లి ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు జిల్లా రవి మాదిగ, చెక్క సురేష్ మాదిగ,చెక్క శేఖర్ మాదిగ, జిల్లా నర్సింహా, జిల్లా రమేష్ మాదిగ,చెక్క సుధాకర్ మాదిగ, జిల్లా కృష్ణ మాదిగ,చెక్క ఎలీషా మాదిగ, జీడి మనోజ్ మాదిగ, నాంపల్లి మండల ప్రధాన కార్యదర్శి బుషిపాక నరేష్ మాదిగ, బుషిపాక అంబేద్కర్ మాదిగ ,తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలను సస్యశ్యామలం చేయడమే లక్ష్యం

## – ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



**నకిరేకల్, ఆగస్టు,14(మనం న్యూస్):** గ్రామాలను సస్యశ్యామలం చేయడమే తమ లక్ష్యమని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. సోమవారం నకిరేకల్ మండలం నడిగూడెం గ్రామా నూతన గ్రామా పంచాయతీ భవనాన్ని ప్రారంభోత్సవం చేశారు. అనంతరం ఎమ్మెల్యే చిరుమర్తి మాట్లాడుతూ...సీఎం కేసిఆర్ అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారన్నారు. గ్రామాలు అభివృద్ధి చెందితేనే రాష్ట్రం,దేశం అబివృద్ధి చెందుతుందని భావించిన సీఎం కేసిఆర్ 500 జనాభా కలిగిన ప్రతి గ్రామాన్ని ప్రత్యేక గ్రామా పంచాయతీలుగా చేయడంతో పాటు అధిక నిధులు కేటాయించి, అభివృద్ధి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి మాద దనలక్ష్మి, నకిరేకల్ మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్, కౌన్సిలర్లు రాచకొండ సునీల్,పల్లె విజయ్,శ్రావణ్, గ్రామశాఖ అధ్యక్షులు మాదవెంకట్, వార్డ్ మెంబెర్స్ చంద్రకళ వెంకట్, మాద సంధ్య శ్రీను, భారతమ్మ, మాజీ వార్డ్ మెంబెర్ లక్ష్మిపతి,యూత్,సత్యనారాయణ, అభి, నవీన్, బద్రి, శివ, రవి, పరమేష్,పుల్లయ్య, వీరయ్య, సైదిబాబుపాల్గొన్నారు.

# విలేకరులపై దాడి చేసిన వారిని చట్టపరంగా శిక్షించాలి



**వేములపల్లి, ఆగస్టు 14 ( మనం న్యూస్):** పత్రికా విలేకరులపై దాడి చేసిన వారిని చట్టపరంగా శిక్షించాలని జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ కె.అపూర్వరావుకు సోమవారం వేములపల్లి పత్రిక విలేకరులు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా టి డబ్ల్యూజెఫ్ జిల్లా నాయకురాలు వరుణమ్మ మండలఅధ్యక్షుడు పోతురాజు నాగయ్యతో కలిసి మాట్లాడారు. గత మూడు రోజుల క్రితం విలేకరులపై దాడి చేసిన వారిపై ఎలాంటి చట్టపరమైన చర్యలు చేపట్టకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. దళిత విలేకరులపై దాడి చేసిన వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని విజ్ఞప్తి చేసిన , సంబంధించిన శాఖ అధికారులు ఎలాంటి చర్యలు చేపట్టకపోవడంతో నేటికి దాడికి పాల్పడినవారు బాహాటంగా తిరుగుతూ విలేకరులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని అన్నారు. పత్రికా విలేకరులకి ఇలాంటి ఘటనలు చోటు చేసుకుంటే సామాన్య ప్రజలకు ఏ విధంగా న్యాయం చేస్తారని వా రు ప్రశ్నించారు. అధికారులు రాజకీయ నాయకుల ఒత్తిళ్లకు తలగకుండా చట్టపరంగా న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డి వెంకటేశ్వర్లు, వీరయ్య, శేఖర్, ప్రసాద్ ,సైదులు జానయ్య, నాగయ్య, ఆంజనేయులు, నాగరాజు, నగేష్, ప్రసాద్, సైదులు, రమేష్, హరీష్, భరత్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# లైసెన్స్ లేని మద్యం షాపులను తక్షణమే మూసివేయాలి

## ఉస్మానియా యూనివర్సిటీ ఓయూ జేఏసీ నాయకుడు తీగల శ్యామ్



**మోత్కూర్, ఆగస్టు 14 ( మనం న్యూస్):** మోత్కూర్ మండలం సదర్ షాపురం గ్రామంలో అక్రమంగా లైసెన్స్ లేకుండా నడుపుతున్న మద్యం షాపులను తక్షమే మూసివేయాలని ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి ఓయూ జేఏసీ నాయకుడు తీగల శ్యామ్ సోమవారం సర్పంచ్ వర్రె కవితకు వినతి పత్రాన్ని అందజేశారు రెక్క ఆడితేనే డొక్క నిండనిఈరోజుల్లో ఒక్క మధ్య తరగతి కుటుంబానికి చెందిన ఒక తల్లి ఆవేదన నుండి వచ్చిన మాటలు దృష్టి లో పెట్టుకొని భార్య భర్తలు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని చిన్న చిన్న యువకులు మందు షాపులకు భానిస అవుతున్నారని చదువు కునే వయసులో పుస్తకాలు పట్టే సమాయం లో భవిష్యత్ కు ఎంచుకునే మార్గం లో, మద్యపానం కి బానిస అవుతున్నారని కాబట్టి గ్రామాలల్లో %డ% మండలం లో లైసెన్స్ లేని షాపులు వెంటేనే మూసివేయాలి, వినతి పత్రంలో పేర్కొన్నారు

# ప్రైవేటు ఉపాధ్యాయ, అధ్యాపకులకు ఉద్యోగ భద్రత కల్పించాలి..

## –తెలంగాణ లెక్చరర్స్ ఫోరం కార్య నిర్వాహకఅధ్యక్షులు అబ్దుల్ షాహిద్.



**నాగార్జునసాగర్ ఆగస్టు 14 మనం న్యూస్:** ప్రైవేటు ఉపాధ్యాయ, అధ్యాపకులకు ఉద్యోగ భద్రత, ఆరోగ్య భద్రత కార్డు, భవిష్య నిధి ఏర్పాటు చేయాలని తెలంగాణ లెక్చరర్స్ ఫోరం కార్య నిర్వాహక అధ్యక్షులు అబ్దుల్ షాహిద్ రాష్ట్రస్థాయి కార్యవర్గ సమావేశంలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా అబ్దుల్ షాహిద్ మాట్లాడుతూ తెలంగాణ లెక్చరర్స్ ఫోరం అనేది తెలంగాణ మలి దశ ఉద్యమంలో కీలకపాత్ర పోషించిందని, జాయింట్ యాక్షన్ కమిటీ, మిలియన్ మార్చ్ లాంటి అనేక ఉద్యమ కార్యక్రమాల రూపకల్పనలో ముందుండి, పోరాడి తెలంగాణ రాష్ట్రం సాధించుకుందని తెలిపారు. అందుకు ప్రతిఫలంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేటు ఉపాధ్యాయ, అధ్యాపకుల యొక్క డిమాండ్లను పరిష్కరించవలసిన అవసరం ఎంతైనా ఉన్నదని అన్నారు. వర్కింగ్ ప్రెసిడెంట్ గా తన బాధ్యత ఇంకా పెరిగిందని, ప్రైవేటు ఉపాధ్యాయ,అధ్యాపకుల సమస్యల పరిష్కారానికి, భవిష్యత్తులో అనేక కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. నాగార్జున సాగర్ కు చెందిన అబ్దుల్ షాహిద్ కవిగా, గేయ రచయితగా, అధ్యాపకుడిగా సామాజిక కార్యకర్తగా పలు కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్నారు.

# దళిత బంధు అక్రమాలపై తక్షణమే విచారణ చేపట్టాలి

## – దళిత బంధు లబ్ధిదారులు ఇక్కడ యూనిట్లు ఎక్కడ?
## – దళిత బంధు పేరు తో దళితులను మోసం చేశారు:డాక్టర్ అంజి యాదవ్



**కోదాద,రూరల్ ఆగస్టు 14మనం న్యూస్:** దళితుల సంక్షేమం కోసం దళిత బంధు అనే పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడితే అది కోదాద నియోజకవర్గంలో మాత్రం కమిషన్ బంద్ గా మారింది. దళిత బంధు అక్రమాలపై తక్షణమే విచారణ చేపట్టాలని డాక్టర్ అంజి యాదవ్ అన్నారు. సోమవారం మన ఊరుకు మన గడపకు మన అంజన్న అనే కార్యక్రమంలో భాగంగా కోదాద మండల పరిధిలోని అల్వాలపురం తొగ్రాయి అద్దూరు కాలనీ గుడిబండ గ్రామాలలో పర్యటించిన డాక్టర్ అంజి యాదవ్. అనంతరం గుడిబండ గ్రామంలో దళిత బంధు లబ్ధిదారులను పరామర్శించి ఆయన మాట్లాడుతూ దళిత బంధు పేరుతో మా దగ్గర యూనిటీ పర్సంటేజ్ పేరుతో ఎక్కువ మొత్తంలో మా వద్ద నుండి నగదు రూపంలో తీసుకొని ఒక్క యూనిట్ని ఒక లబ్దిదారుడికి కాకుండా నాలుగు ఐదు భాగాలుగా విభజించారని అన్నారు. వారు అడిగిన పర్సంటేజీ ఇవ్వని వాళ్ళ దగ్గర నుండి కేటాయించినటువంటి యూనిట్లను నిర్లక్షిణ్యంగా తీసుకొని పోయారని పలువురు వాపోతున్నారని అన్నారు. ఒకవైపు రాష్ట్ర ముఖ్యమంత్రి ఇది దళిత సంక్షేమ ప్రభుత్వమని దళితులకు పెద్దపీట వేశామని చెప్పుకుంటుంటే కోదాద నియోజకవర్గంలో మాత్రం దళితులను అణచివేసే చర్యలు ఈ దళిత బంధు ద్వారా మనకి కనిపిస్తున్నాయని అన్నారు. కాబట్టి తక్షణమే ఈ దళిత బందులో జరిగిన అవినీతి అక్రమాలపై విచారణ జరిపించి అవినీతికి పాల్పడిన వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గుడిబండ లబ్దిదారులు సిద్దయ్య, పద్మ,మేరమ్మ,అశ్వని,జ్యోతి,ఏసమ్మ,పుల్లయ్య,లాజర్,ఉ ఎందర్,మాదాసు శ్రీను,మాదాసు అనురాధ,కాలే గోపి,వెంకటరత్నం, జానయ్య, రామకృష్ణ, మురళి, రాజశేఖర్ నాయుడు దేశినేని,తోట కమలాకర్, కతిమాల వెంకన్న,నవీన్,అప్పారావు పాల్గొన్నారు.

# ఆలేరు గడ్డ టిఆర్ఎస్ కు అడ్డా

## –డిసిసిబి చైర్మన్ గొంగిడి

**ఆత్మకూర్(ఎం), ఆగస్టు 14 (మనం న్యూస్) :** ఆత్మకూర్(ఎం) మండలము లింగరాజు పల్లి గ్రామం నుండి 330 మంది సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు సోమవారం టిఆర్ఎస్ పార్టీలో చేరారు. నల్లగొండ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ చైర్మన్ మరియు తెలంగాణ రాష్ట్ర సహకార అపెక్స్ బ్యాంకు వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గ ఆత్మకూరు మండలం లింగరాజు పల్లి గ్రామం నుండి కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎర్ర సోమిరెడ్డి నాయకత్వంలో 330 మంది నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున చేరారు. వీరికి డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి పార్టీ కండువాలు కప్పి బిఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్త పాత అనే తారతమ్యాలు లేకుండా టిఆర్ఎస్ పార్టీకి ఒక సైనికుల్లాగా పని చేయాలని కార్యకర్తలకు సూచన చేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బిసు చందర్ గౌడ్, జిల్లా రైతుబంధు సమితి డైరెక్టర్ కోరబిక్షపతి, కూరెళ్ల సర్పంచ్ భాష బోయిన ఉపలయ యాదవ్, మాజీ ఎంపీపీ కంబోజి భాను ప్రకాష్, మాజీ వైస్ ఎంపీపీ కాలె మల్లేష్, బి ఆర్ ఎస్ పార్టీ సెక్రటరీ జనరల్ పంజాల వెంకటేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



# పలు అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యే సునీత

**గుండాల, ఆగస్టు 14 (మనం న్యూస్) :** మండలంలోని గ్రామాలలో పలు అభివృద్ధి పనులకు ప్రభుత్వ విప్పు ఆలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి తన సొంత నిధులు మంజూరు చేసినట్లు డిసిసి బీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి తెలిపారు సోమవారం రోజున మండల కేంద్రంలోని వాసవి గార్డెన్ లో నిర్వహించిన సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ మండలంలోని బ్రాహ్మణ పెల్లి గ్రామ ముదిరాజ్ సంఘం భవనానికి 5 లక్షల రూపాయలు మండల కేంద్రంలోని నాయి బ్రాహ్మణ సంఘం భవనానికి 5 లక్షల రూపాయలు మరిపడిగా పద్మశాలి భవనానికి మూడు లక్షల రూపాయలు యాదవ సంఘం భవనానికి 5 లక్షల రూపాయలు నాలుగు లక్షల రూపాయలతో సిసి రోడ్ల నిర్మాణం మాసాను పెల్లి గ్రామ మత్స్య కార్మిక సంఘ భవనానికి నాలుగు లక్షల రూపాయలు గుండాల యాదవ సంఘం భవనానికి మూడు లక్షల రూపాయలు పెద్ద పడిశాల యాదవ సంఘం భవనానికి 5 లక్షల రూపాయలు సుద్దాల పాల సంఘ భవనానికి మూడు లక్షల రూపాయలు మంజూరు చేసినట్లు తెలిపారు దీనితోపాటు నియోజకవర్గంలో 18 కోట్ల 65 లక్షల రూపాయలతో పంచాయతీరాజ్ నిధుల ద్వారా ఒక బ్రిడ్జి ఐదు బీటి రోడ్లు కు నిధులు మంజూరు అయ్యాయని ఆత్మకూరు గ్రామం నుండి కప్ రాయి పెల్లి రోడ్డుకు ఐదు కోట్ల 50 లక్షల రూపాయలు మంజూరు మరిపడిగా గ్రామం నుండి గంగాపురం గ్రామం బీటీ రోడ్డుకు మూడు కోట్ల 25 లక్షల రూపాయలు సుద్దాల గ్రామం నుండి పల్లె పహాడ్ పారుపల్లి గ్రామాల బీటీ రోడ్ల నిర్మాణానికి రెండు కోట్ల 56 లక్షల రూపాయలు కొలనుపాక గ్రామంలో మిగిలిన బీటీ రోడ్డుకు ఒక కోటి రూపాయలు తురకల షాపురం గ్రామ బ్రిడ్జి నిర్మాణానికి మూడు కోట్ల 56 లక్షల రూపాయలు మంజూరు అయినట్లు తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర పట్టణాలను పల్లెలను రైతాంగాన్ని సబ్బండ



వర్గాల ప్రజలను అభివృద్ధి పరుస్తూ ఆదుకుంటున్న ముఖ్యమంత్రి కేసీఆర్ ను ముచ్చటగా మూడవసారి ముఖ్యమంత్రిగా ఎన్నుకోవడం కోసం ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ తాండ్ర అమరావతి శోభన్ జిల్లా కోఆప్షన్ నెంబర్ ఎండి ఖలీల్ గడ్డమీద పండరి మందడి రామకృష్ణారెడ్డి గార్లపాటి సోమిరెడ్డి నూకల శ్రీనివాస్ సంఘ వేణుగోపాల్ ఉమ్మడి దశరథ ధార సైదులు వివిధ గ్రామాల సర్పంచులు ఎంపిటీసీలు పాల్గొన్నారు

# జె ఎన్ టి యు లో అడ్మిషన్ సాధించిన ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థి జోగు దుర్గ ప్రసాద్



**మోత్కూర్, ఆగస్టు 14 (మనం న్యూస్) :** మోత్కూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ ఎంపీసీ విభాగంలో పూర్తిచేసిన జోగు దుర్గాప్రసాద్ ప్రతిష్టాత్మకమైన జేఎన్టీయూలో ప్రవేశం పొందాడు. సివిల్ ఇంజనీరింగ్ విభాగంలో సీటు ఎంచుకోగా జేఎన్టీయులో ప్రవేశం లభించింది. గుండాల మండలం అంబాలకు చెందిన జోగు మల్లేష్ సరితల కుమారుడు ఇంటర్మీడియట్ ప్రభుత్వ జూనియర్ కళాశాల మోత్కూర్ లో పూర్తి చేశాడు ఎంసెట్లో తనకు వచ్చిన 35,340 ర్యాంకుకు సివిల్ ఇంజనీరింగ్ పట్ల మక్కువతో ఎంపిక చేసుకున్నట్లు విద్యార్థి దుర్గాప్రసాద్ తెలిపారు. కళాశాల విద్యార్థికి జేఎన్టీయూలో సీటు లభించడం పట్ల దుర్గాప్రసాద్ ను కళాశాల ప్రిన్సిపాల్ జి ప్రభ జస్టిస్ .లెక్చరర్లు అభినందించారు.

# చేనేత ఆత్మీయ సమ్మేళనాన్ని జయప్రదం చేయాలి

**చండూరు, ఆగస్టు 14 (మనం న్యూస్) :** చండూరు మండల కేంద్రంలోని భారతి చంద్ర గార్డెన్ లో ఈ నెల 16న బుధవారం నాడు చేనేత పరిరక్షణ సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చేనేత ఆత్మీయ సమ్మేళనాన్ని జయప్రదం చేయాలని పద్మశాలి సంఘం అధ్యక్షుడు రాపోలు నారాయణ, మాస్టర్ వివర్ల సంఘం అధ్యక్షుడు జూలూరు ఆంజనేయులు, మార్కండేయ దేవాలయ అధ్యక్షుడు రావిరాల నగేష్ పిలుపునిచ్చారు. సోమవారం విలేకరులతో మాట్లాడారు. మహిళలు పెద్ద ఎత్తున పాల్గొనాలని తెలిపారు. సేవాసమితికి సంబంధించి సభ్యత నమోదు కూడా ఉన్నందున తమ వెంట ఆధార్ కార్డు జిరాక్స్ తెచ్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సేవా సమితి కన్వీనర్ రాపోలు ప్రభాకర్, రాపోలు వెంకన్న, చెరుపల్లి కృష్ణ, సంగెపు శ్రీను, ఎలె సుధాకర్, ఎలె శ్రీను, రావిరాల అశోక్, చిలుకూరి వీరేశం , చిట్టిపోలు అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# నూతన తాసీల్దార్ గా తుమ్మల సురేందర్ రెడ్డి



**చింతలపాలెం ఆగస్టు 14 (మనం న్యూస్):** చింతలపాలెం మండలానికి నూతన తాసీల్దార్ గా తుమ్మల సురేందర్ రెడ్డి..వీరు గతంలో నాంపల్లి మండలం డిప్యూటీ తాసీల్దార్ గా పని చేసి ప్రమోషన్ మీద చింతలపాలెం తాసీల్దార్ గా బాధ్యతలు చేపట్టారు.

బీబీనగర్ మండల నూతన తహసీల్దార్ గా శ్రీధర్ నియామకం

బీబీనగర్: ఆగష్టు14, (మనం న్యూస్) : మండల తహసీల్దార్ గా విధులు నిర్వహిస్తున్న ఆంజనేయులు బదిలీపై వెళ్లిగా ఆయన స్థానంలో వికారాబాద్ జిల్లా మార్పల్లికి చెందిన శ్రీధర్ నియామకం అయ్యారు. సోమవారం నూతన తహసీల్దార్ గా శ్రీధర్ తన పదవీ భాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా సిబ్బంది ఆయనకు శు భాకాంక్షలు తెలియజేశారు.

# ఘనంగా మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఐలయ్య జన్మదిన వేడుకలు

**బీబీనగర్, ఆగస్టు14, (మనం న్యూస్):** మండలంలోని కొండమడుగు గ్రామానికి చెందిన భువనగిరి మార్కెట్ కమిటీ డైరెక్టర్ చీర ఐలయ్య జన్మదిన వేడుకలు సోమవారం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ మండల కార్యాలయంలో గొర్రెల మేకల పెంపకందారుల సంఘం మండల అధ్యక్షుడు సోం రమేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గొల్లగూడెం సర్పంచ్ గుండెబోయిన రమేష్ యాదవ్, చిన్న రావులపల్లి మాజీ ఉపసర్పంచ్ గూద శ్రీశైలం, బీఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు మంగ అశోక్, నాయకులు దవాడి సత్యనారాయణ దవాడి శ్రీను, కౌడి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.




# మృతుడి కుటుంబానికి కాంగ్రెస్ నాయకుల అండ

**బీబీనగర్, ఆగస్టు14, (మనం న్యూస్):** మండలంలోని జైనపల్లి గ్రామానికి చెందిన సల్ల సత్యనారాయణ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో మృతుడి కుటుంబాన్ని సోమవారం కాంగ్రెస్ పార్టీ గ్రామ నాయకులు పరామర్శించారు. అనంతరం తమ వంతు సహాయంగా కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు దూడల మధు గౌడ్ రూ. 3వేలు, మొరుగాడి బాల నరసింహ గౌడ్ రూ. ఒక వెయ్యి, ఆరుముళ్ళ రాజు ముదిరాజ్ రూ. ఒక వెయ్యి చొప్పున ఆర్థిక సహాయం అందించి అండగా నిలిచారు. ఈ కార్యక్రమంలో పార్టీ గ్రామ శాఖ ఉపాధ్యక్షులు మంగ రవీందర్, మొరుగాడి భాను, నాయకులు గంగరి



మహేష్, పుట్ట భాస్కర్, ఉగ్గి సత్యనారాయణ, బత్తుల బాలకృష్ణ, వుగ్గి రాజు, దబ్బేటి బాలరాజ్, మంతపురి శివకుమార్, ఉగ్గి వెంకటేష్, దబ్బేటి కొండల్, ఎరుకల నరేందర్, దూడల సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా

- అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందించాలని డిమాండ్
- ధర్నాలో పాల్గొన్న డీసీసీ అధ్యక్షుడు శంకర్ నాయక్

**నల్గొండ- ఆగస్టు 14( మనం ప్రతినిధి ) :**



నలగొండ: తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన వారికే అందించాలని డిమాండ్ బుధవారం చేస్తూ నల్గొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరెట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాంపు కార్యాలయం నుంచి కలెక్టరేట్ వరకు నల్లగొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో డిసిసి అధ్యక్షుడు అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అధికార పార్టీ నాయకులకే అందుతున్నాయని ఆరోపించారు. దీంతో పేద ప్రజలకు అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతాయని అన్నారు.

# సీసీరోడ్డు పనులకు శంకుస్థాపన

**పాలకీడు,ఆగస్టు14, మనంన్యూస్:** మండల పరిధిలోని మహంకాళిగూడెం గ్రామంలో అన్ని మౌలిక వసతులు కల్పించి ఏ సమస్యలు లేకుండా చేస్తామని ఎంపీపీ భూక్య గోపాల్



అన్నారు. సోమవారం రూ. 4లక్షల రూపాయలతో సీసీడ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. నిధులు మంజూరు చేసినందుకు ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డెక్కన్‌సిమెంట్స్ సీజీఎం నాగమల్లేశ్వర్‌రావు, బెట్టేతండా సర్పంచ్ మోతీలాల్‌నాయక్, సర్పంచ్ జిల్లా శ్వేతవిజయ్‌కుమార్, ఎంపీటీసీ కవితనీమానాయక్, ఉపసర్పంచ్ శోభారాణిదాస్, వార్డుసభ్యులు పార్వతినారాయణ, ఉమభిక్షం, దవిడ్, మరియాదాస్, ప్రేమకుమర్, సైదారావు, దుర్గ, పల్లయ్య, అంకబ్రావు, రామారావు పాల్గొన్నారు.

# అభివృద్ధి అంటే ఎంటో చేసి చూపెడుతాం : కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి

**సంస్థాన్ నారాయణపురం,ఆగస్టు 14,మనం న్యూస్ :**మునుగొడు ఉప ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం నారాయణపురం మండలాన్ని అభివృద్ధి అంటే ఎంటో చేసి చూపెడుతామని మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. సోమవారం ఎమ్మెల్యే ప్రత్యేక నిధుల ద్వారా రూ.65లక్షలతో చేపడుతున్న సిసి రోడ్డు నిర్మాణ పనులను అయన ప్రారంభించారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ ఉప ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామిని నెరవేర్చడంతో పాటు ఇవ్వని హామిలను కూడా పూర్తి చేసి అభివృద్ధి అంటే ఎంటో చేసి చూపెడతాం అని అయన అన్నారు.ఇప్పటి వరకు మండల కేంద్రంలో రూ.2కోట్ల నిధులు కేటాయించి సిసి రోడ్లు నిర్మాణ పనులు చేపట్టామని తెలిపారు. పలు వార్డులో పర్యటించి ప్రజలను సమస్యను అడిగి తెలుసుకున్నారు. పలక్నామ కాలనిలో సిసి రోడ్లు నిర్మాణం చేసినందుకు కాలనీవాసులు ఎమ్మెల్యేకు కృతజ్ఞాతలు తెలిపారు. అనంతరం బిజేపి పార్టీకి చెందిన పలువురు కార్యకర్తలు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. అనంతరం ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజురైన రూ.6లక్షల చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జేడ్పిటీసి వీరమల్ల బానుమతి వెంకటేశ్, పిఏసిఎస్ చైర్మెన్ జక్కిడి జంగారెడ్డి, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు జక్కిడి యాదిరెడ్డి, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కత్తుల లక్ష్మయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు లారీ బిక్షం, సింగల్ విండో చైర్మెన్ బొడ్డుపల్లి గాలయ్య, పల్లె గొవర్ధన్‌రెడ్డి, జక్కిడి దన్వంత్‌రెడ్డి, ఎడ్ల సత్తయ్య, బాకారం వెంకటేశ్, సోమనబోయిన చంద్రశేఖర్, ఉప్పరగోని చిరంజీవి, సంద శ్రీకాంత్, నీళ్ళ లింగస్వామి, కిరణ్, సందీప్, అంజనేయులు, చింతల వెంకటేశ్, తదితరులు పాల్గోన్నారు.

